# రాయలసీమ వ్యష్టి నృత్యం... నామాలసింగడు

ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి



రాయలేలిన సీమ రాయలసీమ. రతనాలు రాశులుగా పోసి అమ్మిన సీమ. ఆనాటి కాలంలో ఎన్నో కళా ప్రదర్శనలు జరిగేవి. పెనుకొండను రాజధాని ఉన్న కాలంలో అనేక రకాల కళా ప్రదర్శనల పోటీలు జరిగేవి. కర్రసా ము, రుబ్బురు గుండు ఎత్తటం, కోలా టం వంటివి ప్రదర్శనలతో పాటు వసం తోత్సవాలు జరిగేవి. ఈనాటికి అప్పుడప్పు డు పాలకులు, స్వచ్ఛంద సంస్థలు ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. అలాంటి ప్రదర్శనల్లో నామాల సింగని నృత్యం ఒకటి.

జానపద నృత్యాల్లో వ్యష్టి నృత్యాలున్నాయి. వ్యష్టి అంటే ఒకరు మాత్రం ప్రదర్శించే నృత్యాలు సోలో డ్యాన్స్ అంటారు. అలాంటి నృత్యాలు రాయలసీమలో ప్రధానమైంది నామాలసింగడు 'నామాల' గ్రామంపేరు ఇంటిపేరుగా మారింది 'సింగడు' పేరు 'సింగి- సింగడు' అనే పాత్రలు చెంచునాటకంలో హాస్యపాత్రలుగా చెలామణిలో ఉన్నాయి. కాని ఈ 'సింగడు' దారి దోపిడీ దొంగ. 'నామాల గుండు' అనేక ప్రాంతాల్లో ఉంది. కడప జిల్లాలో పలివెందుల నుంచి అనంతపురం జిల్లాలోని కదిరికి వెళ్లే రహదారిలో 'నామాల గుండు' ప్రసిద్ధమైంది. శివరాత్రికి ఉత్సవాలు ఈనాటికి వైభవంగా జరిగే ప్రాంతం.

నామాల సింగడు దారి దోపిడీ దొంగ. కాలిబాటనవెళ్లే బాటసారుల్ని దోచుకుంటూ ఉండేవాడు. అంతేకాక తన అనుచరులచే రోజుకొక గ్రామాన్ని దోచుకునే వాడని పేదలకు కొంత సహాయం చేసేవాడని ప్రచారంలో ఉంది. సింగిని స్థావరం పులివెందుల తాలూకాకు 15 కి.మీ దూరంలో ఉండే కొండల్లో ఉంది. అక్కడి స్థలాన్ని 'నామాల గుండు' అని పిలుస్తున్నారు. నామాలగండు నుంచి కొండల్లో మూడుమైళ్ల దూరంలో సింగనికోట ఉంది. కోటలో అతని అనుచరులుండటానికి వసతులున్నాయి. సింగని సింహాసనం దీన్ని 'తౌటు' అంటారు. కొండల్లో అక్కడక్కడా బాటసారుల్ని చూడటానికి నైపుణ్యం కలిగిన వ్యక్తుల్ని 'ఏగు' చూడటానికి పెట్టేవాడట. వీరి సైగలతో అందరికీ తెలిసేది. వారిని దోచుకునేవారు. ఆనాటి కాలంలో బాటసారులు వెదురుబుంగల్లో వెండినాణేలు దాచేవారు. వాటిని దోచుకున్నట్టు ఆధారాలున్నాయి.

నామాలగుండు పెద్ద రాతిగుండు. ఈ గుండు కింద ఒక సాధువు శివభక్తుడుండేవాడు. శివలింగానికి పూజచేసే వాడు. అక్కడ నది, కోనేరు ఉంది. మడుగులు న్నాయి. సింగడు దొంగతనానికి వెళ్లే సమయంలో సాధువు ఆశీర్వాదం తీసుకుని వెళ్లమంటే వెళ్లేవాడు. ఒక్కొక్క గ్రామం కొల్లగొట్టిన తర్వాత 'గుండు'కు నామాలు పెట్టేవాడు (గుర్తుగా) అది నామాల గుండుగా పేరు వచ్చింది. ఈనాటికి నామాలున్న గుండును చూడవచ్చు.

సింగని అరాచకాలకు విసిగివేసారిన జనం ఎలాగైనా సింగన్ని పట్టుకోవాలని పోలీసులకు సహాయపడుతూ ఒక పన్నాగం పన్నారు. సింగని అనుచరుడు ఒకడు 'గుండు' ఎత్తటంలో ప్రావిణ్యుడు. అతనికి డబ్బు ఆశచూపించి 'గుండు' ఎత్తే పందాలకు ఎలాగైనా సింగని 'కనుమ కింద కొట్టాల' గ్రామానికి తీసుకుని రావాలని రుబ్బుడు గుండు ఎత్తే పందాల్లో పాల్గొనే చేయాలని తెలిపారు. దీని ప్రకారం రుబ్బురు గుండు పందెం అంటే బరువైన రాతిని ఎత్తి మెడచుట్టూ తిప్పి కిందకు వేస్తారు. గ్రామాల్లో పండగ రోజుల్లో పందాలు జరిగేవి. అలాంటి పందెం జరిగే ప్రాంతానికి సింగడు రావటం చూడటం. తన అనుచరున్ని పంపాడు. అతను ఎత్తలేకపోయాడు. పరువుపోతుందని సింగడు రాయిని ఎత్తటానికి వెళుతూ తన అనుచరునికి తన దగ్గరున్న పిడి బాకులు ఇచ్చి గుండు ఎత్తటానికి వెళ్లాడు. గుండును మెడపై తిప్పుతున్న సమయంలో మారువేషంలో ఉన్న పోలీసులు సింగని బంధించారు. అక్కడనుంచీ పులివెందు లకు జైలుకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ప్రజలంతా జాతర చేసుకున్నారు. దీపావళి పండుగలాగా చేసుకుంటూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారు. ఆ తర్వాత ఉరితీశారని ప్రజలు చెప్పుకుంటారు. అలాంటి సింగని చరిత్ర ముగిసింది. కానీ ప్రజలు సింగని వేషం కళ్లకు కట్టినట్లు ఈనాటికి పీర్ల పండుగలో ప్రదర్శిస్తున్నారు.

**వేషం :** రెండు చేతలుకు బేడీలు వేయటం, తలకు రుమాలు చుట్టి వేపకొమ్మలు చెక్కటం, ముఖానికి ఎర్రటి, నల్లటి నామాలు దిద్దటం, రకరకాల బొట్లు పెట్టటం, రెండు చేతులకు ఇరువైపులా తాళ్లతో పట్టుకోవడం, రెండు పిడిబాకులు చేతుల్లో పట్టుకోవడం, పిడిబాకుల చివరలో నిమ్మకాయలు చెక్కటం పెద్ద మీసాలు, ఎర్రటి రంగుతో ఉన్న పంచెకాళ్లకు గజ్జెలు కడతారు. నడుముకు ఎర్రటి బట్ట కడతారు. రెండు చేతుల భుజాలకు రెండువైపులా తాళ్లతో ఇద్దరు పట్టుకుం